


కొన్ని విశ్వాసాలు ఎముకల్ని పట్టుకొని వదలవు మనిషిని కంగారుపెట్టి ఇదిఅవుతుందా లేదా అని చివరివరకూ డోలాయమానసుడ్ని వేసి ఆడిస్తాయి - తప్పుదు మరి?

పెందరాళే వెళ్ళవల్సిందే. బస్సులో సీటు దొరుకుతుంది దొరక్కపోతుంది. దొరక్కపోతే యింకేమైనా వుందా? బాబో: బస్సు దొరక్కపోవడమే!!

"తెల్లవారిపోతూంది. అవతలికి వెళ్ళి చూడండి" అన్నాది మా ఆవిడ. గంగ వెర్రులతో లేచి అవతలికి వెళ్ళి ఆకాశం అన్ని మూలలా చూశాను. మొదట చీకటిగా ఉన్నట్టూ కనబడ్డాది. తర్వాత తెల్లవారిపోతున్నట్టూ కనబడ్డాది. వెధవ సంత. ఇంట్లో వాచీకి రోగం వచ్చింది. అనుకుంటూనే దాన్ని వైద్యుడి దగ్గరకు తీసుకువెళ్ళి చికిత్స చేయించలేదు. టైము కొక్కొరొకోలతో కావు కావులతో తెలుసుకోవల్సిందే! 'ఇంకా దాసీది రాలేదా' అన్నాను. "అదివ్వాళ అసలే రాదేమో!" అన్నాది మా అవిడ. ఏ రోగమైనా వస్తే రాదు వచ్చిందా సరిగ్గా నాలుగ్గంటలయ్యిందన్నమాటే! హోరని వాన పడుతున్నా గజగజ చలి వణికిస్తున్నా "అమ్మా! తలుపు తియ్యండి" అంటూ బొబ్బపెడుతుంది. బడాబడా తలుపు బాదేస్తుంది. సరిగా నాలుగు అవుతుంది. అదింకా రాలేదు. ఆకాశం నిర్మలంగా వుంది. ఆకాశం నిండా నక్షత్రాలు నిండుగా వున్నాయ్

గబ గబా మొహం కడిగి పరిగెట్టికెళ్ళి స్నానంచేసివస్తే. కాఫీగ్లాసు పట్టుకొని వచ్చింది మా ఆవిడ. నిశ్శబ్దంగా వుంది. ఆ నిశ్శబ్దం మధ్యనుంచి కామరాజుగారి గుర్రు బుస్సు బుస్సులు కొడుతూ ఏభై గజాల పరిధిలో ఆవరించి ఉంది. ఆకస్మాత్తుగా ఆగి భడీమని తుమ్ము వినబడ్డాది. ఏదోమో గుర్రుతో లోపలికి ప్రవేశించి వుంటుంది.

నా ప్రాణం చివుక్కుమంది. ప్రయాణానికని లేచి కాఫీ నోట్లో పెట్టుకోబోతూ వుంటే తుమ్ము వినబడ్డాది. దిక్కుమాలిన "టాబూ"!.... టేబూ వున్నాదే మహా ఘట్టిది. ఎంతటి వాణ్ణయినా అధైర్యపరుస్తుంది. తరతరాల నమ్మకంలో వున్న తంటా.

మామ్మూలుగా అయితే "గుర్రు" అనేద్దును. అదే నా ప్రవృత్తి. హేతుబద్ధంగానే బతకడానికి ప్రయత్నం చేస్తూ వుంటాను. నాకే నమ్మకాలూ లేవు. మౌఢ్యంలేదు. లేదని బడాయిలకు పోతూ వుంటాను ఈ వేళ ద్వంద్వం వచ్చింది. ఒక్కొక్కప్పుడు బుద్ధి గడ్డి తినేస్తుంది. పిచ్చి పిచ్చి నమ్మకాలకు పోతుంది.

ఆవేళ బస్సెక్కి ఆఘమేఘాల మీద ఓ పల్లెటూరు వెళ్ళాలి. మా వాణ్ణి కలియాలి. వేళకు ఆ ఊరు బస్సు చేరాలి. ఊళ్ళో

మావాడు ఎక్కడికీ ఉడాయించకుండా వుండాలి. మావాడు కాని లేడా మహా విపత్తు వచ్చి పడుతుంది. ఉత్తరం రాశాను. సకాలంలో అందిందో లేదో?

మా ఆవిడకి నాకన్నా భయంగా వుంది. వెళతానని చెప్పి గుమ్మం దాటాను. తలుపు వేసుకోమన్నాను. దాసీది రాలేదు. నాలుగు గంటలుకూడా అయినట్టులేదు. ఎంత పెందరాళే వెళితే అంత మంచిది. తొలి బస్సు దొరికితీరాలి. బాగా చీకటిగా వుంది. మా ఇంటి గోడకి బొండీ లేదూ? దాంట్లోంచి గుడగుడ చప్పుళ్ళు వచ్చి చూస్తూవుండగా నల్లగా ఎలక రోడ్డు కడ్డంగా పరిగెట్టి అవతలి కాలవలోకి గెంతేసింది. దాని వెనకాతలే నాకడ్డంగా పరిగెట్టింది. నల్ల మచ్చల తెల్ల పిల్లి. ఎలక దాని పంజానుంచి తప్పించుకుపోయింది. నేను చిక్కుకున్నాను. ఛీ....ఛీ అని దాన్ని కసిరికొట్టాను. అది నిరారుగా తొంభై డిగ్రీలకి తోక ఎత్తి వొళ్ళు విరుచుకుంది. మెల్లిగా నడుచుకుంటూ గోడమీదకెగిరి అవతలికి పోయింది.


పిల్లి మాపిల్లే! నేను అన్నం తింటూ వుంటే విస్తరి కెదురుగా కూర్చునీదే. అన్నం వెయ్యమని మ్యావులు మ్యావుతూ. మనం తినే ప్రతీ ముద్దకి తలెత్తుతూ దించుతూ ముద్దలు లెక్కపెడుతూ వుంటుంది.

ఇంట్లోకి వెళ్ళి కాళ్ళూ చేతులూ కడుక్కుని ఓ క్షణం కూర్చొని మళ్ళా బయలుదేరనా అన్పించింది. దిక్కుమాలిన పిల్లి శని వున్నట్టు అడ్డుపడ్డాది. ముందుకు వేసిన అడుగు వెనక్కి వేస్తే వెళ్లేపని వెనక్కి వెళ్తుందేమో అన్పించింది. ముందుకు అడుగు వెయ్యడానికి భయమేసింది. వెనక్కి వెళ్ళడం అపశకునం లాగుంది. ఎక్కడున్నవాణ్ణి అక్కడ నిలుచుండిపోయాను. వీధి కుళాయి బుసలు కొట్టడం మొదలెట్టింది. రిజర్వాయర్‌లోంచి నీళ్ళు వదిలారు. కుళాయి దగ్గరకి వెళ్ళి నొక్కితే బుసబుసల్లోంచి నీళ్ళు ఫోర్సుగా బయటకెగిరి బట్టలనిండా పడ్డాయి. కాళ్ళూ మొహం కడుక్కుని అమ్మయ్య అనుకున్నాను మంచి చెడ్డలు చూసుకోకుండానే ఎప్పుడూ బయలుదేరతాను. వెళదామనుకోవడం - వెళ్ళడం అంతే నా మామ్మూలు. ఇంట్లో పంచాంగం వుండదు. తిథి వార నక్షత్రాలు గుర్తులోనే వుండవు. పంచాంగం బ్రాహ్మడు చచ్చి చాలా ఏళ్ళయింది. అతగాడున్నప్పుడు భుజాలమీద బరువుగా బియ్యం మూట దిగేసుకొచ్చి "సీతారామాభ్యాన్నమః ఇవాళ తదియ మంగళవారం అశ్వనీ నక్షత్రం. వర్జ్యం ఏడుగంటలకు వెళ్ళిపోయింది." అంటూ ఏకరువు పెట్టేవాడు. వాడి బాధ తప్పించి గాని ఇవాళ పెద్ద బాధ పట్టుకుంది.

తుమ్ము వినబడ్డాది. పిల్లి ఎదురైంది. అపశకునంతో అపశకునం చెల్లు. రెండూ చెల్లూ. ధైర్యం "విలోలం" కాకుండా చేసుకున్నాను.

చెప్పానుగా అసాధారణమైన ప్రయాణం ఛాన్సుమీద ఆధారం. బస్సు వెళ్ళాలి. మా వాడు వుండి పనికావాలి. తిరిగి రావాలి. లేకపోతే వచ్చేనష్టం మామ్మూలిది కాదు. ఏమౌతుందో అని భీతాహం పట్టుకుంది. వీధిలైట్లు లేవు. చీకట్లోనే బస్సుల స్టాండుకి వెళ్ళాను. నేను వెళ్ళవలసిన రూటు బస్సులు స్టాండులో రెండున్నాయి. ఆరు గంటలదీ. ఏడు గంటలదీ, బ్రతికించాయి - బస్సుల్లో ఎవరూ లేరు.

కాఫీ హోటల్ కోలాహలంగా వున్నాది. రికార్డు పెడుతున్నాడు. హోటల్ గడియారం నాలుగున్నర దగ్గరయింది. హోటల్లోకి

## గుప్తరోగములకు చికిత్స

మీలో యువకశక్తి నశించిందని మీరు బాధపడుతున్నారా? అయితే మా ‘స్పెషల్ ధాతు పౌష్టిక్ చూర్ణా’’ను వాడి శీఘ్రస్కలనం, రాత్రి స్కలనం. పైల్సు మరియు అనేక రకాల దేహ లోపాలకు పూర్తి చికిత్సను పొందండి. ఒక సీసా ధర రు. 14-00. పూర్తి కోర్సు రు. 35-00. స్త్రీలు కూడా వ్రాయవచ్చును. మీ ఉత్తరాలు రహస్యంగా వుంచబడును. వెంటనే వ్రాయండి. అడ్రసు :

UMA AYURVED BHAVAN,
P.o, Lal Bigha (Gaya)

## తెల్ల వెంట్రుకలు

పొగడ్త కాదు. మా ఆయుర్వేద తైలము వాడుటవలన వెంట్రుకలు తెల్లబడుట ఆగిపోయి సమూలంగా నల్లగా మార్చును. ఈ తైలము మెదడు మరియు కండ్ల బలహీనతలకు లాభదాయకమైనది. వేలమంది ప్రజలు దీనిని వాడి, లాభము పొందియున్నారు. ఒక సీసా వెల రు. 10/- 3 సీసాల వెల రు. 25/-పోస్టేజీ అదనం.

JIWAN KALYAN ASHRM-9
P. O. KATRI SARAI (GAYA)

## తెల్ల మచ్చలు

మా స్వస్తికా బూటి తెల్లమచ్చరంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును.

## తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా ‘కేష్‌రంజన్’ ఆయుర్వేదిక్ పెంటడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 12/-.

SHYAM AYURVED BHAVAN
(S.5)
P. O. Katri Sarai (Gaya)


వెళ్ళి కూర్చుంటే పాట హోరు ఎక్కువైపోయింది. కడుపులో వెర్రి ఆకలి వేస్తున్నట్లు వున్నది. రెండిడ్లీ చెట్నీతో తింటూ పాటలో కలిసిపోయాను. దేవుణ్ని ప్రార్థిస్తున్న ఆడదాని పాట. సినీమాలో మహా కష్టసమయంలో పాట. నేనూ కష్ట సమయంలో వున్నానేమో ఆ పాటతో కలిసిపోయి లోపల పాడుకుంటున్నాను. నాకు తెలియకుండా నా కళ్ళు చెమ్మగిల్లాయి. ఎవరైనా చూస్తే ఏడుస్తున్నాననుకోవచ్చు. కళ్ళు తుడుచుకున్నాను. బుద్ధిబలం అడుగంటిపోయినట్టే వుంది. నా గుండె పాటతో తాదాత్మ్యన్ని పొంది ప్రార్థించడం మొదలెట్టింది; అంతకన్నా ఏడవటం మొదలెట్టిందంటే సరిపోతుంది. ప్రార్థనలన్నీ చాతకాని సమయంలో ఏడుపులే! మరో రెండిడ్లీ సాంబారుతో తెప్పించుకున్నాను. కడుపులో వెర్రి ఆకలి వేస్తున్నట్టు వున్నది. కాని అది ఆకలి కాదు కడుపును దేవుతున్న గాబరా.

బస్సు సకాలంలో వెళుతుంది ఖాయమే. మా వాడు వూళ్ళో వుంటాడా? లేకపోతే కొంప మునిగిపోతుంది. వుంటాడు. ఎందుకు వుండడు? వుండక ఎక్కడికి వెళతాడు? వుంటాడు. తప్పకుండా వుంటాడు. అలాగ్గా ఎంత నాకు నేను ప్రబోధం చేసుకున్నా అనుమానం వెంటబడుతున్నాది.

కాఫీ తాగి ఇవతలికి వచ్చి సిగరెట్టు ముట్టించాను. బస్సు కండక్టరు ఇంకా రాలెదు. ఆకాశంనిండా చుక్కలున్నాయి. "సిరియస్" నక్షత్రం రంగులు మారుస్తూ బాగా ప్రకాశిస్తున్నాది. ధనిష్ఠ నక్షత్రం ఎర్రగా వెలుగుతున్నాది. అదే నా జన్మ నక్షత్రం. నాకు జాతకంలేదు. పుట్టిన తిథి. వార నక్షత్రాలు తెల్సు. ఈ ప్రయాణం నుంచి వచ్చాక జాతకం వేయించి ఈ విదశలో జ్యోతిష్కుడేం చెబుతాడో చూడాలి.

నోరంతా వికారంగా వుంది. సిగరెట్లు చాలా కాల్చేశాను. వక్కపొడి వేసుకున్నాను. అదీ వికారాన్నే పుట్టిస్తున్నాది. వెర్రి వెర్రి ఆలోచనలు వస్తున్నాయి. బస్సు బయలుదేరుతుందా? తోవలో యింజను ట్రబులు ఇవ్వదుకదా? మొదటి బస్సు చెడిపోతే వెనకాలే రెండోదుంది. అందులో సీటు దొరుకుతుందా? టైరు బద్దలైతే, మరో టైరు వుందా? వింత ఆలోచనలు. తెలిసిన వాడొకడు ఎదురుగా వచ్చాడు. బ్రతికించాడు. ఏవో నాలుగు మాటలాడుకోవచ్చు. కాస్త టెన్షన్ తగ్గొచ్చు "ఏంరో" అని వాడే పలకరించాడు. ఊరికి వెళ్తున్నానని చెప్పాను.

"బహద్దరివి ఇవాళే బయలుదేరావా?" అన్నాడు. అని వూరుకున్నాడూ? "ఏ నమ్మకాలు లేనివాడివి కాబట్టే వెళ్తున్నావు. అష్టమిపూటా వర్జ్యంసమయంలో" అని కూడా అన్నాడు. "ఇలాంటివన్నీ చూస్తే పనులౌతాయా?" అన్నాను. నా స్వభావంలోంచే ఆ మాట అన్నాను. కాని ఒళ్ళల్లా ముచ్చెమటలు పోస్తున్నాయి. నేను బయలుదేరింది అష్టమిపూటా, వర్జ్యసమయంలో! ఒకవేళ చూసినా చేయగలిగిందేమీలేదు. వెళ్ళవలసిన సమయం అటువంటిదై వుంది. స్నేహితుడు కాఫీకి రమ్మన్నాడు. "నేను తాగాను నువ్వెళ్ళు" అని సాగనంపాను.

బస్సులో పడ్డాను. బస్సు బయలుదేరింది. అనుకున్న ప్రయాణం అనుకున్న బస్సులో అవుతున్నాది. బస్సులో సగం మందికూడా లేరు. అంతా ఖాళీ. పర్యవసానం ఏమౌతుందో తెలియదు. మావాడు వూళ్ళో వుంటాడో వుండడో? జేబులో కాగితం తీసి రెండు ముక్కలు చింపి "వుంటాడు" "వుండడు" అని రెండుముక్కలు మీద రాసి రెండుండలు చేసి ఒకటి పారేశాను. ఉండవిప్పి చూస్తే "వుండడు" అని వచ్చింది! ఎందుకుండడు? "ఉంటాడు" అనుకున్నాను. మరి రెండు కాగితప ముక్కలమీదను మళ్ళారాసి చూశాను. "ఉంటాడు" అని వచ్చింది. ఏది నిజం ముత్యం ముమ్మారు, మూడోసారి వేశాను, Best of three. మూడోసా "ఉండడు" వచ్చింది. గాబరా వదల్లేదు.

బస్సు మహా వేగంగా పోతున్నది. ఆ వేగం కొంత ఉత్సాహాన్నిస్తున్నది. పదకొండు కాకుండా వూళ్ళో దించేస్తే పని చూసుకొని రెండింటికి తిరిగి బస్సులో వచ్చియ్యొచ్చు. వెళ్ళాలి; వచ్చి తీరాలి. మధ్య గ్రామంలో బస్సాగింది. పొలాల్లోంచి ఒకడు పరిగెత్తుకొస్తున్నాడు. బస్సాపమని అరుస్తున్నాడు. బాగా స్థూలకాయుడు. ఏ అర్జంటు పనుందో - "రా! వేగిరం" అరిచేడు కండక్టరు. ఆదరా బాదరాగా వచ్చి బస్సులో దూరాడు.

ఇవాళ బస్సు తిన్నగా వెళుతుందా? "ఎందుపోయెదవన్న ఏకాక్షి బొడగన్న" అన్నాడు కండక్టరు. వచ్చినవాడికి ఒక కన్ను లేదు. ఆ కన్ను తెల్లగా బయటకొచ్చి ముద్దలాగుంది. నామీద నాకు జాలి వేసింది. నిస్పృహ కలిగింది. ఏమైతే అదే అవుతుంది. సగంతోవ అయింది. సగం వుంది. బస్సు మాంచి స్పీడుగా పోతున్నాది.

పెద్ద గెడ్డమీద కొత్తగా కట్టిన సిమ్మెంటు బ్రిడ్జిమీంచి బస్సు వెళ్ళిపోయింది. గెడ్డలో నీళ్ళు జరిలాగ నీలంగా పారుతున్నాయి. గెడ్డకవతలి పక్కంతా వరిమళ్ళున్నాయి. అవతలిపక్క గున్నమామిడి తోటుంది. సరుగుడు తోటుంది.

ఆ సరుగుడు తోట వెనకనుంచి మేఘాలు లేస్తున్నాయి. చల్లటి నీటిగాలి జోరుగా మీదికొస్తున్నాది. బస్సు ముందుకు దూసుకుపోతున్నాది. ఎండంతా మాయమయింది. వెనకనుంచి వర్షం ముంచుకొస్తున్నాది. బస్సులో చీకటి ప్రవేశించింది. గాలి దుమ్ముతో బస్సుని ఎత్తేస్తున్నాది. కనుచూపు దూరంలో వాన ధారలు కట్టి కనబడుతున్నాది. దిగిపోయింది వాన. వచ్చి మీద పడేటట్టుంది. వానకి దొరక్కుండా బస్సు ముందుకు పోతున్నాది. నా పరిస్థితే, విపత్తు తరుముకొస్తున్నాది. నేను ముందుకు పరుగెడుతున్నాను.

వెళ్ళవలసినఊరు దగ్గరపడ్డాది. ఇక పర్వాలేదన్నట్టు కనబడుతున్నాది. తీన్నాళ్ళైన మనస్సు కుదుటపడుతున్నాది. వెనక్కి చూస్తే వానకనబడుతునే వున్నాది. ఎక్కడా ఆక్కుండా బస్సు వెళ్తున్నాది. వెళ్ళి వెళ్ళి ఆఖరికి ఆగింది. నేను దిగవలసిన వూరు రాగా దిగి రెండడుగులు వేశాను.

ఆ వూరు మంగలి - పొదిచంకని పెట్టుకొని ఎదురుగా వచ్చాడు. దండం పెట్టి "ఏం బాబూ!" అని పలకరించాడు. వాడ్ని చూడగానే తెచ్చుకొన్న ధైర్యం కాస్తా పిట్టలాగ ఎగిరిపోయింది. కళ్ళు పచ్చబారి చీకట్లు కమ్మేశాయి.

నా భుజమ్మీద చెయ్యివేసి. "అమ్మయ్య వచ్చావా?" అన్నాడు మా వాడు. వాడు కళ్ళకు కనబడ్డంలేదు. మాటని బట్టి పోల్చాను. భ్రమ కాదు కదా అని భయపడ్డాను. భ్రమ కాదు. మా వాడే! తేరిపార చూడగా చూడగా ఎదురుగా కనబడ్డాడు.

"వర్షం ముంచుకొచ్చేటట్టుంది. పద పదా! భోంచేసి మధ్యాహ్నం బస్సుకి పోదువుగాని." అని వాడు ముందుకు నెట్టాడు. అప్పటికి నాకు స్పృహ వచ్చింది.

వర్షం ఎదురుగా వున్న పొలాల్లో హోరుమని కురుస్తున్నాది. వాన ధారలు స్పష్టంగా పొలాల్లో కనబడుతున్నాయి. ఊరు మీద ఉరుములు ఉరుముతూనే వున్నాయి అయితే వూళ్ళో వాన లేదు. ★


# క్యాన్సరు విముక్తి

**(CARCINOMA RIGHT TOUNG**



నా కుడివైపు నాలుక క్రింది భాగములో ఒ పుండు బయలుదేరి కొరకడము ప్రారంభించినది. వైద్యులు సలహాపై కే. జి. ఆస్పత్రి వెళ్ళాను. అక్కడి క్యాన్సరు నిపుణులు నాలుక క్రింది భాగములోని ఒక చిన్న మాంసపుముక్క తీసి పరీక్షింపగా నా నాలుకకు క్యాన్సరు సోకినట్లు తెలిసికొని వెంటనే 28 సార్లు కరెంటు చికిత్స జరిపారు. దానివలన నేను చాలా బలహీనంగా తయారయ్యాను అయిన నా రోగము నయము కాలేదు. ఈ ఇంగ్లీషు చికిత్సతో నయము కాదని నిర్ణయించి నాటు వైద్యము తినడము ప్రారంభించాను. రాను రాను బాధలు ఎక్కువై నోరు తెరువలేని పరిస్థితిలోకి వచ్చినది. చివరికి నోటనుంచి ఒక మాటైన పలుకలేకపోయాను. తాండూరు నివాసి డా॥ ఎం. బాబారావు గారు క్యాన్సరుకు చికిత్స ఇస్తున్నట్లు విని తాండూరుకు వెళ్ళి మందు తీసుకోవడము మొదలు పెట్టాను. రెండు వారముల మందు తిన్న తరువాత కొద్ది కొద్దిగా మాట్లాడడము జరిగినది. ఈ విధముగా 10 వారములు మందు వాడాను. నాకున్న బాధ, నాలుక పుండు పూర్తిగా నయమైంది. ఇప్పటికి నాలుగు సంవత్సరములు కావస్తుంది. నాకు మళ్ళీ అలాంటి వ్యాధి రాలేదు. నేను హుషారుగా నాయొక్క కార్యక్రమాలు చేసుకొంటు నా పిల్లలతో హాయిగా కాలము గడుపుతున్నాను. చావు బ్రతుకులతో సతమతమవుతున్న నా ప్రాణాన్ని కాపాడినందుకు డా॥ ఎం. బాబూరావుగారికి నా హృదయపూర్వకమైన నమస్కృతులు. ఇట్లు

**శ్రీకుల సూర్యనారాయణమూర్తి,**

మిఠాయికొట్టు, మెయిన్‌రోడ్ పోస్టు మండపేట,
తాలూకా ఆలమూరు, తూర్పుగోదావరి జిల్లా.

*డాక్టరుగారి అడ్రసు :*

**డా॥ ఎం. బాబూరావు,**

క్యాన్సరు ఇన్‌ఫర్మరీ. ఇంటినెంబరు :
1-1-271/ . చిక్కడపల్లి. హైదరాబాదు.
సంప్రదింపు రోజులు — ప్రతి గురువారము, శుక్రవారము.



మొత్తం 98
గల నమూనా

# కొత్త సంవత్సరపు బంపర్ ఆఫర్

(ట్రాన్సిస్టర్ల అమ్మకము పెంచుట కొరకు పథకం)

| | | | |
|---|---|---|---|
| 23 | 28 | 21 | 26 |
| 32 | 17 | 30 | 19 |
| 25 | 24 | 27 | 22 |
| 18 | 29 | 20 | 31 |

మొదటి బహుమతి : మొత్తం సొల్యూషన్ సరియైనది అయినచో ఒక వెయ్యి నగదు. రెండవ బహుమతి : పై మూడు అడ్డ వరుసలు సరియైనవి అయినచో అయిదు వందలు నగదు. మూడవ బహుమతి : సోని సూపర్ డీలక్స్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ 250 లేదా ఎక్కువ ఎంట్రీదారులకు ధర : 270/-లో సగం ధరపై.

నిబంధనలు : 1. ఖాళీ కాగితముపై 18 నుండి 33 వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి ఎటుకూడినా మొత్తం 102 వచ్చునట్లు వేయాలి. 2. సీల్డుసొల్యూషన్ మా కార్యాలయం నందుంచబడినది. అది ఎమ్ డి.చే స్వయంగా తెరువబడును. 3. ఈ పోటీకి ఎంట్రీ ఫీజు లేనందువల్ల మొదటి మరియు రెండవ బహుమతులు మా సీల్డు సొల్యూషన్‌తో సరిపోయినప్పుడు మాత్రమే ఇవ్వబడును. అట్లు లేనియెడల మొదటి రెండవ బహుమతులుండవు. 4. మూడవ బహుమతి గెలుపొందినవారికి పోస్టేజి,ప్యాకింగ్ ఇన్సూరెన్సు లెదర్ కేస్ ఖర్చులు మొదలయినవి ఖర్చులుచెల్లించాలి మూడవ బహుమతి గెలుపొందినవారికి నగదు బహుమతులుండవు. 5. ఒక ఎంట్రీదారుడు ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 6. ఏదేని వివాదములుఅలీఘర్ సివిల్ కోర్టునందు మాత్రమే 7. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి

ముగింపు తేదీ: 24-3-78 ఫలితం : 26-3-78

**MAYUR TRADERS (AJS-102) Jaiganj, ALIGARH-.**